ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.06.2026 సమయం:19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోతో జరిగిన సమావేశం భారత్, స్లోవేకియా స్నేహబంధంలో ప్రత్యేకమైన ఘట్టమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

2. పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల ముగింపునకు సంబంధించి అమెరికా , ఇరాన్ దేశాల మధ్య కుదిరిన అవగాహనను భారత్ స్వాగతించింది.

3. దేశంలోని మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పని చేసే భాగ్యం ఎన్డీఏ ప్రభుత్వానికి లభించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

4. గోవాలో ఈరోజు జరిగిన 'గ్లోబల్ విండ్ డే 2026' జాతీయ సదస్సులో విండ్ టర్బైన్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు.

**PM ADDRESS SLOVAKIA**

స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో తో జరిగిన సమావేశం భారత్, స్లోవేకియా స్నేహబంధంలో ప్రత్యేకమైన ఘట్టమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. భారత్ - ఐరోపా సమాఖ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పంద చర్చలను ముందుకు తీసుకెళ్లడంలో స్లోవేకియా అందిస్తున్న మద్దతుకు గాను ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫికోకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

కృతజ్ఞతలు తెలిపారు.   ఇరు దేశాలు తమ సంబంధాలను సమగ్ర భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు.

**బైట్ ... PM-SLOVAKIA-COMPREHENSIVE-PARTNERSHIP**

ఇరు దేశాల భాగస్వామ్యంలో డిజిటల్ సాంకేతికతపై కుదిరిన అవగాహన ఒప్పందం వల్ల డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , ఆవిష్కరణల ఆధారిత సహకారంలో సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.   రక్షణ రంగ సహకారం ఇరు దేశాల మధ్య పెరుగుతున్న పరస్పర విశ్వాసానికి , వ్యూహాత్మక ఆలోచనలకు ప్రతిబింబమని  ఈ సందర్భంగా నరేంద్రమోదీ పేర్కొన్నారు.

బైట్ ... డిఫెన్స్

ప్రధానమంత్రి నరేంద్రమోదీతో కలిసి సంయుక్త ప్రకటన విడుదల చేసిన సందర్భంగా స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికో మాట్లాడుతూ... ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారతదేశాన్ని శాశ్వత సభ్యదేశంగా చేర్చుకోవాలని స్పష్టం చేశారు.

NSD

**PM - US - IRAN**

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల ముగింపునకు సంబంధించి అమెరికా , ఇరాన్ దేశాల మధ్య కుదిరిన అవగాహనను భారత్ స్వాగతించింది. ఈ ఘర్షణలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక వ్యవస్థల అస్థిరతకు కారణమవడమే కాకుండా.. అనేక దేశాలలో ప్రాణ నష్టానికి దారితీశాయి.  ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందం  అమలు కావడం ద్వారా ఆ ప్రాంతాల్లో శాంతి , స్థిరత్వాలు పునరుద్ధరించబడతాయని భారత్ ఆకాంక్షిస్తోందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమం వేదిక పేర్కొన్నారు. ఇది అంతర్జాతీయ సముద్ర రవాణా స్వేచ్ఛను, వాణిజ్య భద్రతను అందిస్తుందని పేర్కొన్నారు. అంతే కాకుండా ఇతర సమస్యలపైన

కూడా చర్చలు జరిపి.. ఇరు దేశాలు దీర్ఘకాలికంగా కొనసాగే ఒక శాశ్వత తుది ఒప్పందానికి రావటానికి కూడా భారత్ ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

NSD

**PM - MIDDLE CLASS**

దేశంలోని మధ్య తరగతి ప్రజలు దేశ నిర్మాణానికి ఎంతో సహకరించారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు పని చేసే భాగ్యం ఎన్డీయే ప్రభుత్వానికి లభించిందని పేర్కొన్నారు. ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతూ... గత దశాబ్ద కాలంలో తమ పరిపాలన అంతా సామాన్య పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపైనే ఎక్కువగా దృష్టి సారించిందని స్పష్టం చేశారు. ప్రజలకు సులభంగా అవకాశాలు కల్పించడం , మెరుగైన మౌలిక సదుపాయాల అభివృద్ధి , పటిష్టమైన ప్రజా సేవలు , అందుబాటు ధరల్లో వైద్య సదుపాయాలు , నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ప్రధానమంత్రి వివరించారు.

NSD

**INTER - MINISTERIAL**

దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు తగినంత ముడి చమురు నిల్వలతో పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని , పెట్రోల్, డీజిల్ నిల్వలు కూడా పుష్కలంగా ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. పశ్చిమ ఆసియాలో ఇటీవలి పరిణామాలపై ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్-మంత్రిత్వ శాఖల మీడియా సమావేశంలో పెట్రోలియం , సహజ వాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడారు. నౌకాశ్రయాలు , షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ ఓపేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ. .. 62 వేల 370 మెట్రిక్ టన్నుల సరుకుతో వస్తున్న 'దిశ' అనే ఎల్ఎన్జీ కార్గో నౌక హార్ముజ్ జలసంధిని సురక్షితంగా

దాటిందని వెల్లడించారు.  ఈ నౌక గురువారం నాటికి గుజరాత్‌లోని దహేజ్ నౌకాశ్రయానికి చేరుకుంటుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

NSD

**PRALHAD JOSHI - WIND TURBINE**

గోవాలో ఈరోజు జరిగిన  'గ్లోబల్ విండ్ డే  2026' జాతీయ సదస్సులో విండ్ టర్బైన్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ పోర్టల్‌ను కేంద్ర నూతన  ,  పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రారంభించారు.  నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ  ,  ఇండియన్ విండ్ టర్బైన్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ    'డబ్ల్యుటి-మారుత్'  పోర్టల్‌ను అభివృద్ధి చేశాయి. పవన విద్యుత్ సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించే లక్ష్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ను రూపొందించారు. ఈ సదస్సును ఉద్దేశించి మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. పవన ఇంధన రంగంలో భారతదేశం సాధిస్తున్న  శరవేగ వృద్ధిని ప్రముఖంగా ప్రస్తావించారు.

NSD

**రేవంత్ రెడ్డి**

రవాణా విస్తరణ, కాలుష్య నియంత్రణ కోసం మెట్రో ఫేజ్        –IIను పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రోజు సచివాలయంలో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి.. గతంలో  ఫేజ్–Iను  నిర్మించిన  ఎల్ అండ్ టీ సంస్థ ఫేజ్  –II  ఏర్పాటుపై వారి నిస్సహాయతను వ్యక్తం చేయడంతో కేంద్రాన్ని ఒప్పించి ఫేజ్-     II ఏర్పాటుకు రాష్ట్రం చొరవ తీసుకుందని వివరించారు.

**BYTE: రేవంత్ రెడ్డి**

అహ్మదాబాద్, ఉత్తరప్రదేశ్, విశాఖపట్నం మెట్రోల కోసం సహకరించినట్లే హైదరాబాద్ మెట్రోకు కూడా కేంద్రం సహకరించాలని కోరారు. మెట్రో మొదటి దశను స్వాధీనం చేసుకుని మెట్రో ఫేజ్-II పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

MSM/RNU/HYD

**NCB - GANJA**

నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ( NCB), ఉత్తరప్రదేశ్ ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం సంయుక్తంగా వారణాసిలో జరుగుతున్న గంజాయి అక్రమ రవాణా నెట్‌వర్క్ ను ఛేదించాయి. అందిన నిఘా సమాచారం ఆధారంగా అధికారులు దాడి చేసి.. వారణాసిలోని జగత్‌పూర్‌లో గల ఒక కొరియర్ సంస్థ గోడౌన్ నుండి 124 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

NSD

**BIRLA - YOUTH PARLIAMENT**

కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో రేపు 'వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026' నిర్వహిస్తారు. జాతీయ స్థాయిలో జరగనున్న ఈ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తారు.

NSD

**DAY IMD WEATHER**

ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు , హిమాలయ పరిసర పశ్చిమ బెంగాల్ లలో రేపటి వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. వాతావరణంలో వస్తున్న మార్పుల నేపథ్యంలో రాజస్థాన్ , తూర్పు

ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో నేడు బలమైన ఈదురుగాలులతో కూడిన ఉరుములు పడే అవకాశం ఉందంటూ వాతావరణ కేంద్రం 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. అలాగే ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్‌లలో ఈరోజు మెరుపులు , బలమైన గాలులతో కూడిన ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని పేర్కొంది. రాగల నాలుగు నుండి ఐదు రోజుల్లో నైరుతి రుతుపవనాలు మహారాష్ట్రలోని మరికొన్ని ప్రాంతాలు , కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్ , ఒడిశా, జార్ఖండ్, బీహార్, దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**JITENDRA - 12 YEARS GOV**

గత 12 ఏళ్లలో భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో శాస్త్ర , సాంకేతిక రంగం కీలక శక్తిగా వ్యవహరించిందని కేంద్ర శాస్త్ర , సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఒకప్పుడు కొన్ని రంగానికే పరిమితమైన ఈ విభాగం.. ఇప్పుడు పరిపాలన , ఆవిష్కరణలు, ప్రజా సంక్షేమానికి ఒక బలమైన మూల స్తంభంగా మారిందని పేర్కొన్నారు. 'భారతదేశ సేవలో 12 ఏళ్ల సైన్స్ ' అనే అంశంపై ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సైన్స్ ఆధారిత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం వల్లే.. సాంకేతికత ప్రధాన జాతీయ మిషన్లు , ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఒక అంతర్భాగంగా మారిందని చెప్పారు.

NSD

**FACT CHECK INVESTMENT SCHEME**

సులభంగా డబ్బులు సంపాదించవచ్చంటూ ఒక పెట్టుబడి ప్లాట్‌ఫారమ్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్థిస్తున్నట్లు సోషల్ మీడియాలో

విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక వీడియోను ప్రభుత్వం ఖండించింది. ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోకి చెందిన ఫ్యాక్ట్ చెక్ విభాగాం ఈ వీడియో పూర్తిగా నకిలీదని , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించబడినదని వెల్లడించింది.

NSD

**RAILWAYS- KAVACH- AMBALA**

ఉత్తర రైల్వే పరిధిలోని అంబాలా డివిజన్ కోసం 201 కోట్ల రూపాయల కవచ్ ప్రాజెక్టుకు రైల్వే శాఖ ఆమోదం తెలిపింది.

NSD

**15.06.2026**

**FACT CHECK - INVESTMENT SCHEME**

The government has refuted a video circulating on social media claiming that Prime Minister Narendra Modi and Union Finance Minister Nirmala Sitharaman have endorsed an investment platform promising easy monetary returns. The Fact Check Unit of the Press Information Bureau (PIB) has informed that the video is fake and AI generated. The unit added that no such schemes had been endorsed by the government. PIB said that such fabricated endorsements and promises of extraordinary returns are spread by fraudsters to deceive the public. The government has further urged people to verify such information from official sources only.

**15.06.2026**

**PM - ADDRESS SLOVAKIA**

Prime Minister Narendra Modi expressed gratitude to Slovak Prime Minister Robert Fico for Slovakia’s support in advancing negotiations on the India EU Free Trade Agreement, saying both sides would work towards its early implementation to benefit industries, startups and traders in both countries.

Addressing the joint press address along with Slovak Prime Minister in Bratislava today, Prime Minister Modi said the successful conclusion of the FTA would mark a significant milestone in India-EU economic relations and open new opportunities for bilateral economic engagement between India and Slovakia.

Highlighting the growing role of technology in the partnership, the Prime Minister said digital technology will be a key pillar of future cooperation between the two countries. He noted that a Memorandum of Understanding signed on digital technology would unlock new possibilities in digital public infrastructure and innovation led collaboration.

Prime Minister also underlined the deep cultural and people to people ties between India and Slovakia, describing them as a strong foundation for bilateral relations. He cited the translation of India's ancient Upanishads into the Slovak language as an example of cultural closeness between the two nations.

He further said that the Indian diaspora in Slovakia is contributing meaningfully to the country's economy and society, strengthening mutual goodwill and understanding.

On global issues, the Prime Minister said India and Slovakia are working in close coordination on the international stage and share the belief that all disputes and tensions should be resolved peacefully.

Speaking on defence cooperation, PM Modi said the sector reflects growing mutual trust and strategic convergence between the two countries. He informed that a Letter of Intent signed in the defence sector would provide fresh momentum to joint development, joint production, and industrial collaboration.

The Prime Minister also said that an India Chair on Artificial Intelligence at a Slovak university, stressing that the future of AI must be built on innovation as well as trust, responsibility, and human dignity.

**BS:NT EP-I 15.06.2026**

**PRALHAD JOSHI-WIND TURBINE**

In a major boost to India's renewable energy sector, Union Minister for New and Renewable Energy Pralhad Joshi today launched the Wind Turbine Supply Chain Management (WT-MARUT) Portal during the Global Wind Day 2026 National Conference in Goa.

The WT-MARUT portal, developed jointly by the Ministry of New and Renewable Energy (MNRE) and the Indian Wind Turbine Manufacturers Association (IWTMA), is the country's first dedicated digital platform aimed at streamlining the wind energy supply chain. The initiative is expected to improve transparency in component sourcing, facilitate easier access to domestic suppliers, and enhance data security, further advancing the government's vision of an Atmanirbhar Bharat.

Addressing the gathering, Joshi highlighted India's rapid growth in the wind energy sector. He noted that the country added a record 6.1 GW of wind power capacity during FY 2025-26, registering a 46 per cent year-on-year increase. With total installed wind energy capacity surpassing 56.1 GW, India has reinforced its position as the world's fourth-largest wind energy market.

The minister also stated that exports of wind turbines and related components crossed 12,000 crore rupees during the fiscal year, underlining India's growing prominence in the global renewable energy industry.

On the occasion, Union Minister of State for New and Renewable Energy Shripad Naik reaffirmed India's commitment to achieving net-zero carbon emissions through greater adoption of clean energy technologies.

IWTMA Chairman Girish Tanti said India's annual manufacturing capacity of nearly 24 GW provides a strong foundation for achieving 15 GW of annual installations by 2030 and expanding the country's role in the global wind energy supply chain. <><><>

## JITENDRA - 12 YEARS GOV.

Union Minister for Science and Technology Dr Jitendra Singh today said science and technology have emerged as key drivers of India's development journey over the past 12 years, transforming from a niche sector into a central pillar of governance, innovation and public welfare.

Addressing a press conference in New Delhi on the theme of 12 Years of Science in Service of India, the Minister said the government's focus on science-led development has enabled technology to become an integral part of major national missions and flagship programmes. He said the sector has witnessed a shift towards greater industry participation,

innovation and public-private collaboration.The Minister also highlighted the growth of India's biotechnology sector and said the country's bio economy has witnessed significant expansion over the past decade.The Minister said scientific institutions have delivered several globally recognised success stories in recent years. He cited advancements in biotechnology, gene and cell therapies, the Purple Revolution in Jammu and Kashmir, hydrogen fuel cell technology and improved weather forecasting systems as examples of science transla ting into tangible benefits for citizens.Dr Singh has further highlighted reforms in the space, geospatial and nuclear sectors, saying these measures have expanded private sector participation and strengthened India's scientific ecosystem. He said country has emerged as a leading global player in science and technology through a combination of policy reforms, innovation and institutional support.

**15.06.2026**
**DAY IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over parts of North East India, Sub-Himalayan West Bengal till tomorrow. The Weather Agency has issued an orange colour warning for thundersquall conditions over Rajasthan, East Uttar Pradesh, Odisha and West Madhya Pradesh today. The Met Department further predicted thunderstorms accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Himachal Pradesh and Uttarakhand for the day. Similar weather conditions are expected over Chhattisgarh, Jharkhand, Konkan, Goa, Madhya Pradesh, Maharashtra, Odisha, Rajasthan, Tamil Nadu and Puducherry till tomorrow. IMD said that conditions are favourable for further advance of southwest monsoon into more parts of Maharashtra, some parts of Karnataka, Telangana, Andhra Pradesh, West Bengal, Odisha, Jharkhand, Bihar and South Chhattisgarh during next four to five days. While Heat Wave conditions are expected over Marathwada, hot and humid weather conditions are expected over Konkan and Goa during the next two days. According to the Met Department, a gradual rise in maximum temperature is expected over Northwest India by 4 to 6 degrees Celsius during the next three days.

**<><>PRIYA/SAMARTH/1311 HRS**

**BIRLA-YOUTH PARLIAMENT**

The Ministry of Youth Affairs and Sports is hosting the Viksit Bharat Youth Parliament 2026 in New Delhi. Lok Sabha Speaker Om Birla will inaugurate the Viksit Bharat Youth Parliament at the National level tomorrow. The Ministry said that the initiative reimagines youth engagement with democratic processes, offering young citizens a hands-on understanding of governance, policy deliberation, and parliamentary functioning. It said that the Viksit Bharat Youth Parliament is a movement that channels the energy, ideas, and aspirations of India's youth into the national conversation.

**15.06.2026**

**REV INTER-MINISTERIAL-WEST ASIA**

The government has said that all refineries are operating at high capacity with adequate crude inventories, and maintaining sufficient stocks of petrol and diesel. Addressing the Inter-Ministerial Briefing in New Delhi today on recent developments in West Asia, Joint Secretary in the Ministry of Petroleum and Natural Gas Sujata Sharma that over the past four days, one crore 84 lakh cylinders have been delivered. She said, during the same period, around 24 thousand one hundred eighty four tonnes of commercial LPG have been sold. She added that about two lakh 18 thousand five-kilogram LPG cylinders were sold, including nearly fourteen thousand 500 cylinders distributed through camps. **The Joint Secretary underlined that the Government has temporarily restricted institutional, industrial and commercial customers from buying petrol and diesel from retail outlets and asked them to source their requirements from their own consumer pump. Ms Sharma informed that retail outlets have been directed to sell upto 200 litres of High Speed Diesel to a customer per day to prevent bulk purchase after such outlets reported unusually high sales. She said that the shift led to supply issues at retail outlets.**

**BYTE- BANDANA PREYASHI**

Director in the Ministry of Ports, Shipping and Waterways Opesh Kumar Sharma said that the LNG carrier DISHA carrying 62 thousand 370

metric tonnes cargo has safely transited the Strait of Hormuz. Mr Sharma said that the vessel is expected to reach Dahej port in Gujarat on Thursday. He said that the Directorate General of Shipping is closely monitoring the situation and is in continuous coordination with different stakeholders. He added, the Ministry has facilitated the safe repatriation of more than three thousand 587 Indian seafarers so far, including 50 in the last 96 hours from various locations across the Gulf region.

**15/06/2026**
**PM- US- IRAN**

India has welcomed the understanding reached between the United States and Iran on ending the conflict in West Asia, which has caused serious economic disruption across the world and led to loss of life in many countries. In a social media post, Prime Minister Narendra Modi said, India hopes that the implementation of this understanding will help restore peace and stability in the region and ensure the freedom of navigation and commerce. The Prime Minister further added that India looks forward to deliberating on the remaining issues reaching a sustainable final agreement.

**15.06.2026**
**PM-MIDDLE CLASS**

Prime Minister Narendra Modi has said that the middle class of the country have contributed to nation-building in countless ways and the NDA Government is privileged to be working towards fulfilling the aspirations of them. In a social media post, Mr Modi noted that over the last decade, governance has increasingly focused on improving the quality of life of ordinary citizens. He added that the Government's efforts focused on providing easier access to opportunities, better infrastructure, improved public services, affordable healthcare, quality education, cleaner cities and reduced burdens in everyday life.

**15.06.2026**

**NCB-GANJA**

Narcotics Control Bureau (NCB) in a joint operation with Uttar Pradeh Special Task Force has busted a ganja trafficking network in

Varanasi. Acting on specific intelligence, the NCB seized 124 kilograms of Ganja from the godown of a courier company at Jagatpur in Varanasi and apprehended a drug trafficker. The NCB said that the contraband packets were disguised with silk saree labels and receipts containing fictitious names and addresses to conceal their identity and avoid detection. The seized contraband was sourced from Assam and destined to Ranipur, Mau, Uttar Pradesh. A case was registered under the relevant provisions of the Narcotic Drugs and Psychotropic Substances (NDPS) Act.

**<><> Vishnu/Anand/1555**